రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# 4న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

**..జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఈ నెల 4వ తేదీన తెలంగాణ సాంఘీక సంక్షేమ లలిత కళలల పాఠశాల ఎదులాబాద్‌లో నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నుంచి జిల్లాలోని ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్‌లో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు జరగనున్నట్లు ఆమె తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకని ఈ నెల 4న ఉదయం 9.30గంటలకు ఆ పాఠశాలలో రిపోర్టు చేసి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆమె సూచించారు.



# మెడికల్ షాపుల మాయాజాలం

## -నియోమల్ ఇంజక్షన్ ధర రూ.75 ! -ఎంఆర్‌పీ రూ.530 ?

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో ఓ వ్యక్తి మలేరియా బారినపడ్డారు. వైద్యున్ని సంప్రదించగా నియోమల్ ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు. దాంతో రోగి బంధువు ఓ మెడికల్ షాపు వద్దకు వెళ్లి ఇంజక్షన్ ధర అడగ్గా రూ.530 అని తెలిపారు. తన వద్ద డబ్బు తక్కువగా ఉండటంతో పరిచయం ఉన్న మరో మెడికల్ షాపుకు వెళ్లగా రూ.75లకే ఇంజక్షన్ లభించింది. హోల్‌సేల్‌లో ఈ ధరలకు ఇంజక్షన్ అమ్ముతామని సదరు ఔషధ వ్యాపారి చెప్పడంతో సదరు రోగి బంధువు అవాక్కయ్యారు. మార్కెట్లో నియోమల్ ఇంజక్షన్‌కు ఆరొంతుల ధర అధికంగా వసూలు చేయడం మందుల వ్యాపారుల మాయాజాలానికి పరకాష్టగా మారిందని మండిపడ్డారు. ఇలా ప్రతి మందు బిళ్లల పైనా ధరలు అమాంతంగా పెంచేశారు. రోగాల సీజన్ వచ్చిందంటే చాలు కొంతమంది వైద్యులకు, మెడికల్ షాపుల నిర్వాహకులకు పండుగలా మారుతుందని విమర్శలు వస్తున్నాయి. వర్షాల కారణంగా అంటువ్యాధుల సీజన్ వచ్చేసింది. క్రమంగా పలు గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. టైఫాయిడ్, మలేరియా వల్ల మంచాన పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు దవాఖానాల్లో రోగుల సంఖ్య పెరుగుతోంది. ఇదే అదనుగా భావించిన పలు ప్రైవేటు దవాఖానాల్లో దోపిడీ పరంపర సాగుతోంది. నిస్వార్థకంగా సేవలు అందించే డాక్టర్లు కూడా ఉన్నారు. కానీ వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకున్న పలువురు వైద్యులకు మాత్రం కాసులు రాలుతున్నాయి. జ్వరం వస్తే రూ.వెయ్యికి తగ్గకుండా ఖర్చు చేయాల్సి వస్తున్నది. సీజనల్ వ్యాధులతో ఆసుపత్రుల్లో అడ్మిట్ అయ్యే వారికైతే డిశార్జి అయ్యేవరకు ఏడెనిమిది వేల రూపాయల వరకు జేబులు గుల్ల అవుతున్నాయని తెలుస్తున్నది. పరిచయం ఉన్న వారు వచ్చి అడిగే 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నారు. కానీ ఐదారు రకాల ఔషధాల ప్రిస్క్రిప్షన్ రాసిస్తున్నారు. ఇలా రోజుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయల కలెక్షన్లు అవుతున్నా ప్రభుత్వానికి ఎంతమేరకు ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారనేది సందేహాస్పదంగా మారింది. పేదలను దోచుకుంటున్న పలు ప్రైవేటు దవాఖానాలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా అధికార యంత్రాంగం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. తరచూ ఆసు పత్రుల్లో రోగులకు వైద్యం వికటించి మృత్యువాత పడుతున్నారు. బాధితుల బంధువులను బుజ్జగించి నయానో బయానో ఇచ్చి సెటి ల్మెంట్ చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మార్కెట్లో పెరుగుతున్న ఔషధాల ధరలను అదుపులోకి తీసుకురావాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ ఔషధాల ధరల నియం త్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ధరలపై తగిన సూచనలు ఇస్తున్నా చాలా చోట్ల అమలు చేయడం లేదు. వాస్తవానికి ఎన్‌పీపీఏ నిత్యావసర ఔషధాల ధరలను తగ్గిస్తుంది. వ్యాధులతో బాధపడే ప్రజలకు అవ సరమైన మందులను కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నందున ధరలు నియంత్రిస్తుంది. సుమారు 35 రకాల ఔషధాల ధరలను తగ్గించినా చాలాచోట్ల అమలు కావడం లేదు.

# పోటీ ప్రపంచం వైపు మార్గనిర్దేశం కన్హా శాంతివనం

**-బ్యాడ్మింటన్ క్రీడల ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



కన్హ శాంతి వనంలో క్రీడల ప్రారంభోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు.

**నందిగామ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రశాంతంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇస్తూ పోటీ తత్వాన్ని పెంపొందించి, పోటీ ప్రపంచం వైపు మార్గ నిర్దేశం చేస్తున్న కన్హాశాంతివనం సేవలు అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హ శాంతి వనంలో మంగళవారం యోనెక్స్ సన్ రైజ్ 79 వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 ను బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ అన్ని మౌలిక వసతులతో అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని పెంచే ప్రశాంత వాతావరణానికి అద్దం పడుతుందన్నారు. యువ క్రీడాకారులో మానసిక స్థైర్యాన్ని పెంపొందించి ఆరోగ్యంతో పాటు పోటీ తత్వం వైపు మళ్లించేందుకు ఈ ప్రదేశం దోహదపడుతుందన్నారు. బ్యాడ్మింటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి,బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ క్రీడాకారులకు అత్యుత్తమ బ్యాడ్మింటన్ ఛాంపియన్ లుగా ఎదగడానికి ఈ అకాడమీ శిక్షణతో పాటు మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతుందన్నారు. క్రీడా స్ఫూర్తితో పాటు క్రీడాకారుల మధ్య వాతావరణాన్ని నెలకొల్పడం ఈ అకాడమీ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 5 తేదీన బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీల ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయాష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ విసి మరియు ఎండి సోనీ బాలాదేవి, ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఫుల్ నెస్ గైడ్, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు దాజి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల, సెపెంబర్2, ప్రభాతవార్త:-**



నివాళులరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నాయాయణ రెడ్డి అన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్క రించుకొని మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయితీలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన నేత వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి, ఆమన్‌గల్లు మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్, మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి ఓంప్రకాశ్‌రెడ్డి, జోజురెడ్డి, సాయి రెడ్డి, కొప్పుల జగన్‌గౌడ్, నవీన్‌గౌడ్, నరెందర్‌రెడ్డి, నర్సిహ్మ, శ్రీనివాస్, రాములు, వెంకటయ్య యాదవ్, రమేష్‌గౌడ్, శివగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి**



మేడ్చల్ జిల్లాలోని అక్షయ ఫౌండేషన్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అధికారులు, ఎన్జీఓస్, తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి తద్వారా ఉపాధి పొందాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి ఎల్లమ్మబండలోని అక్షయ ఫౌండేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ఈ కేంద్రంలో శిక్షణలు టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి వాటిల్లో శిక్షణ పొంది ఉపాధి పొందాలన్నారు. శిక్షణ పొందుతున్న వారికి తమ పూర్తి సహకారాలు ఉంటాయన్నారు. శిక్షణ పొందుతున్న మహిళలు అందరు స్వయం సహాయక బృందాలుగ ఏర్పడి సంఘాలలో చేరితే మెప్మా ద్వారా మీకు ఉపాధి పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టే అవకాశాన్ని కూడ మహిళలకు అందించనున్నట్లు తెలిపారు. ఆ తరువాత బాచుపల్లిలోని జడ్పీస్కూల్, ఎంపి స్కూల్‌ను సందర్శించి ఆ పక్కనే ఉన్న బండరాళ్లతో ఉన్న స్థలాన్ని పరిశీలించి వాటిని తొలగించటానికి చదును చేయటానికి ఖర్చు చేయటానికి అంఛనా ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అదనపు గదుల నిర్మాణంకు ప్రతిపాదనలు పంపాలని నివేధికలు ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయకుమారి, ఈడబ్ల్యుఐడిసి ఈఈ రామ్‌కుమార్, కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి, అక్షయ ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్, ఎన్జీఓ సలహాదారు అరుంధతి, అకాడమీ హెడ్ శ్రీదేవి, కోఆర్డినేటర్ హైమా, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బాచుపల్లి తహసీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



బదిలీపై వెళ్తున్న కళాకారులను సన్మానిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననల ు పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

## కొడంగల్ మెడికల్ కాలేజీకి గ్రీన్ సిగ్నల్

**-50 సీట్లతో ఎన్ఎంసీ అనుమతి**

**-ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న కొడంగల్ వాసులు**



కొడంగల్‌కు మజూరైన మెడికల్ కళాశాల

**కొడంగల్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్‌కు మెడికల్ కాలేజీకి ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎలాంటి ఉన్నత స్థాయి విద్యకు నోచుకోని కొడంగల్ ప్రాంతవాసులకు సీఎం తీపి కబురు అందించారు. ఈ ప్రాంతవాసులు చిరకాల స్వప్నంగా భావించే మెడికల్ కళాశాలకు 50 సీట్లతో నేషనల్ మెడికల్ కమీషన్(ఎన్ఎంసీ) అనుమతులిస్తు ఉత్తర్వుల జారీ చేసింది. ఈ ఏడాది నుంచే కాలేజీ ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కొడంగల్ మెడికల్ కళాశాలకు అనుమతులు లభించాయి. గత ఎన్నికలకు ముందు కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, నర్సింగ్, వెటర్నరీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు తీసుకువస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అప్పట్లో ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే కోస్గికి ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మద్దూర్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హకీంపేట, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్‌లకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరీ చేశారు. ప్రస్తుతం కొడంగల్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించడంతో ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొడంగల్ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ప్రారంభం కాగా ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానుండడంతో అప్పటివరకు తాండూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలలో తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేగాక ఇదివరకే మెడికల్ కళాశాలకు ప్రిన్సిపాల్, స్టాఫ్‌ను కేటాయించారు. అంతేగాక మెడికల్ కళాశాలకు అనుబంధంగా 220 పడకల ఆసుపత్రి పనులు కొడంగల్‌లో యుద్ద ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇదివరకు 50 పడకల ఆసుపత్రిగా ఉన్న ఈ ప్రభుత్వ ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. ఏదిఏమైనా కొడంగల్‌కు మెడికల్ కళాశాల మంజూరీ కావడం పట్ల ఈ ప్రాంత వాసులు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## వార్డుల వారీగా ఫైనల్ ఓటర్ లిస్ట్

**ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి**



**కేశంపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలు వార్డుల వారీగా ఫైనల్ ఫోటో ఓటర్ లిస్టులను మరియు పోలింగ్ కేంద్రాలను అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మండల పరిషత్ కార్యాలయంలో పబ్లిష్ చేయడం జరిగినది ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేశంపేట మండలంలో మొత్తము18316 పురుష ఓట్లు, 18631 స్త్రీ ఓట్లు మొత్తము 36947 ఓట్లు ప్రచురణ చేయడం జరిగిందన్నారు కేశంపేట మండలంలో మొత్తం 260 వార్డులు, 260 పోలింగ్ స్టేషన్ల ప్రచురణ చేయడం జరిగినది ఎంపీడీవో తెలిపారు.

# మేడ్చల్‌లో బిఆర్ఎస్ నాయకుల నిరసన ర్యాలీ

**మేడ్చల్, సెప్టెంబర్ 2. ప్రభాతవార్త :**



మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను కంటి రెప్పలా కాపాడుకున్న మాజీ సీఎం కేసీఆర్ జైలులో పెట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తున్నారని మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ మేడ్చల్‌లో బీఆర్ఎస్ నేతలు నిరసన ర్యాలీ చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల దేవుడైన కేసీఆర్ జైలుకు పంపాలని, ఇజ్జత్ తీయాలని చేస్తున్న రేవంత్‌రెడ్డి కుట్రకుతంత్రాలు నెరవేరవని అన్నారు. విచారణలో ఆయన ఆణిముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ఈ రోజు కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని సాదించకపోతే నీవు ముఖ్యమంత్రి అయ్యేవాడివా అన్ని ప్రశ్నించారు. ఉన్న కాళేశ్వరాన్ని కూలగొట్టి, ఆంధ్రప్రదేశ్‌కు పోలవరానికి నీరందించాలని, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్ర అన్ని అరోపించారు. నేరం చేయకున్నా లేనిపోని ఆరోపనలు చేసి, కేసీఆర్‌ను టచ్ చేయాలని చూస్తే రాష్ట్ర అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. సీబీఐకి ఎలా అప్పగిస్తావని, నేరం చేసినట్లు రుజువేలేదని కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తధ్యమని అన్నాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్‌లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, సందీప్ గౌడ్, గోపాల్‌రెడ్డి, రవి, జగన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దర్శన్, ప్రభాకర్‌రెడ్డి, యూనుస్‌పాషా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జీఎం, ఇతర అధికారులతో సమావేశమైన ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి



దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ, ఇతర అధికారులతో సమావేశమైన ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్02, ప్రభాతవార్త :** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న రైల్వే సమస్యలపై మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డీజీఎం లు ఉదయనాథ్, మల్లాది శ్రీనివాస్ సిపిఆర్ఓ శ్రీధర్ లతో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమావేశం అయ్యారు. ముఖ్యంగా నావంద్గీ రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్‌ప్రెస్ ఆపడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పార్లమెంటు పరిధిలో నిర్మించ నున్న రైల్వే అండర్ బ్రిడ్జిలు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ ప్రగతిపై చర్చించారు. ముఖ్యంగా వికారాబాద్ తాండూరు రహదారిలో కోర్టు దగ్గరలో ఉన్న రైల్వే ట్రాక్ పై నిర్మించే ఆర్‌ఓబి, రామయ్య గూడా వద్ద రైల్వే ట్రాక్ పై నిర్మించే ఆర్‌ఓబిల కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. శంకర్పల్లి రైల్వే స్టేషన్ ను ఆధునికరించడానికి, శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యుబి నిర్మాణానికి రైల్వే అధికారులు సా నుకూలంగా స్పందించారు. ఇవి కాకుండా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో దాదాపు 10 ఆర్వోబీ, ఆర్‌యూబీ లు కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా కాలంగా వివిధ రైల్వే స్టేషన్లలో ఆపవల్సిన ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్యాసింజర్ రైళ్లు పునరుద్ధరించాలని తెలిపారు.

# ఎన్నికలొస్తే ఎస్‌డీఎఫ్ కష్టమే!

**-నిధుల్లేక నీరసిస్తున్న స్థానిక సంస్థలు**

**-యేడాది నుంచి ఎమ్మెల్యేల నిరీక్షణ**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ఎస్‌డీఎఫ్ నిధుల కేటాయింపునకు మరింత జాప్యం జరుగవచ్చని తెలుస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు ప్రక్రియ వేగమంతంగా సాగుతున్న నేపథ్యంలో నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం సాధ్యపడకపోవచ్చు. రేపో, మాపో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు అంటున్నాయి. ఎన్నికల కోసం ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగం దాదాపు పూర్తి చేసింది. గత యేడాది కాలంగా ఎస్‌డీఎఫ్ నిధుల రాక కోసం ఎదురు చూస్తున్నా నిరాశే మిగిలింది. గతేడాది శాసనసభ్యుల కోటా కింద తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాల నిధి (ఎస్‌డీఎఫ్) పథకం ద్వారా నిధులను విడుదల చేసింది. గతంలో అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి నిధుల పథకం పేరిట యేటా రూ.5 కోట్లు కేటాయించేవారు. ప్రస్తుత ప్రభుత్వం ఏటా రూ.10 కోట్లకు పెంచింది. గడచిన ఇరవై నెలల్లో ఒక్కసారి మాత్రమే ఎస్‌డీఎఫ్ నిధులు వచ్చాయి. మరుసటి యేడాది నుంచి నిధుల కోసం ఎమ్మెల్యేలు ఎదురు చూస్తున్నారు. నిరుడు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,190 కోట్లు మంజూరు చేయగా వికారాబాద్ జిల్లాకు రూ.40 కోట్లు కేటాయించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం కూడా ఇదే జిల్లాలో ఉన్నా పరిగి, తాండూరు, వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు తగినంత నిధులు రావడం లేదని తెలుస్తున్నది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల ప్రజాసమస్యల పరిష్కార బాధ్యత నేరుగా ఎమ్మెల్యేలపైనే పడుతోంది. గ్రామాల నుంచి అభివృద్ధి పనుల కోసం ప్రజలు నేరుగా ఎమ్మెల్యేలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు, అప్పుడు అంటూ దాటవేస్తున్నారు. గ్రామపంచాయతీల పదవి కాలం ముగిసి దాదాపు 18 నెలలు గడిచింది. జిల్లా, మండల పరిషత్‌ల పదవి కాలం కూడా ముగిసి యేడాది గడిచిపోయింది. ఏడు నెలల క్రితమే మున్సిపల్ పాలకవర్గాల పదవికాలం ముగిసింది. స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు లేక అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. ఇది వరకు నియోజకవర్గాలకు వచ్చిన రూ.10 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులలో రూ.2 కోట్లు విద్యా మౌళిక సదుపాయాల కల్పనకు లేదా స్థానిక సంస్థలకు, మరో కోటి రూపాయలను ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు ఖర్చు పెట్టారు. ఆరంభంలో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు శరవేగంగా చేపట్టినా సకాలంలో బిల్లులు రాలేదని తెలిసి పలుచోట్ల ఇంకా పనులు చేపట్టలేదని సమాచారం. కొడంగల్ నియోజకవర్గంలో వివిధ గ్రాంట్లతో శరవేగంగా అభివృద్ధి సాగుతోంది. కడా నిధులతో పాటు వివిధ శాఖలకు అన్ని గ్రాంట్ల నిధుల మంజూరుకు యుద్ధ ప్రాతిపదికన జీవోలు జారీ అవుతున్నాయి.

# వైఎస్ఆర్ అందించిన సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేములు మహేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో వానవీటివర్స్ ముందు మంగళవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్‌ఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ చైర్‌పర్సన్ పావని, మహేశ్‌గౌడ్, ముత్యాలుయాదవ్‌లు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రాజీవ్‌గృహకల్ప ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేదలకు అండగా ఉంటూ సేవలు అందించాలని కోరారు. అనంతరం అంకుశాపూర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిల్లొంగి మచ్చేందర్‌రెడ్డి, సోమాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరి యాదవ్, మేడబోయిన వెంకటేష్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, సొసైటీ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ ఉపసర్పంచులు వేముల సత్యయ్యగౌడ్, బత్తుల కృష్ణగౌడ్, వార్డుసభ్యులు బర్ల దేవేందర్, దొంతిన శంకర్‌గౌడ్, వి.వి.వెంకటనారాయణ, మెట్టు రమేష్, గంగి శంకర్, మెడబోయిన జంగయ్య, ఎండి.రహీముద్దీన్, మీసాల సుధాకర్‌రావు, కీసరగుట్ట మాజీ డైరెక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు కవాడి మాధవరెడ్డి, నర్సింగ్‌రావు, రాజారత్నం, అక్బర్‌అలీ,శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, శ్యాంరావు, సాయియాదవ్, అబ్దుల్‌ఖయ్యూమ్, వేమనారెడ్డి, సందీప్‌రెడ్డి, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అంకుశాపూర్‌లో వైఎస్ఆర్‌విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్, పావని, ముత్యాలుయాదవ్ తదితరులు

## గ్రామాల్లో నిరాహార దీక్ష

**తలకొండపల్లి సెప్టెంబర్ 2 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం నాడు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్ గ్యారంటీల అమలు చేయాలని కోరుతూ తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి కార్యకర్తలతో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిరాహార దీక్షలో బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు శక్తి కేంద్రాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొని దీక్షలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భూములు కాపాడాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి రైతుల మొర



**తలకొండపల్లి సెప్టెంబర్1,ప్రభాతవార్త:** పాలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాలలోని రైతులు త్రిబుల్ ఆర్ ( రీజినల్ రింగ్ రోడ్) కింద తమ భూములు పోతున్నాయని తమను కాపాడాలని సోమవారం నాడు హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆయా గ్రామాల రైతులు మొరపెట్టుకున్నారు. నూతనంగా ఏర్పడే రీజినల్ రింగ్ రోడ్డు కింద తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గౌరిపల్లి, వెంకటరావుపేట్ ,మెదక్ పల్లి ,రాంపూర్, చంద్రధన, జూలపల్లి, గ్రామాలలోని రైతుల పంట భూములు రోడ్డు విస్తరణలో నష్టపోవాల్సి వస్తుందని మమ్ములను కాపాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి వినతి పత్రం అందించారు. తలకొండపల్లి మండలంలోని గౌరుపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 34,38,40,41,42,43,44,45 46,47,48, 41,51,52, 53,54,58, 61,62,63,64 ,65,66,67, 68,69,70,75, వెంకట్రావుపేటలో సర్వే నెంబరు43, 45,46,47, 48,49,50,54,55 లలో ఖానాపూర్ గ్రామంలో సర్వే నంబర్172, 199,200 ,210,211,212, 213,214,215, 217,218,219, మెదక్ పల్లిలో సర్వే నెంబరు54,55 లలో రాంపూర్ లో సర్వే నంబరు29,31 ,32,38, 39,40,41, 42,129, 130,131,132,1 33,136,137, 138,139,141 ,147,148,149, 150,151,152, 153,158,159, 160,203,207,208,209,210,211,212,213,216,217,218,228, 229,230,232,233,246,11/1,11/7, చంద్రధనల లో39,40,42,51 ,52,53,54 ,55,62,65,66 ,100,101, 102,103, 104,342, 345,350, 351,352,354, 355,356,360 ,372,373,374, 375,376,390, 391,393,395, 347/1,349/ 2,349/3,349 /4,349/5,50/ 1,63/1,63/10, 63/3,63/4,63/5, 63/6,63/8 ,63/9 ,64/1,64/5 లలో జూలపల్లి గ్రామంలో సర్వే నెంబరు 30,31,32, 33,34,35,215, నెంబర్లలో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఆయా గ్రామాల్లోని రైతుల భూములను సర్వే నెంబర్లతో పాటు గుర్తించి నోటిఫై చేశారని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని చిన్న సన్నకారు రైతులం కావడంతో తమ భూములు కోల్పోయే ప్రమాదం ఉందని తమకు న్యాయం చేయాలని సందర్భంగా రైతులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల కీలకం

**తలకొండపల్లి సెప్టెంబర్ 02,ప్రభాత వార్త:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయొచ్చని శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లోని 30 సీసీ కెమెరాలు మరియు గట్టుఇప్పలపల్లి గ్రామంలో 16 సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పోలీస్ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రజల శాంతియుత జీవనానికి పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ప్రజల సురక్షి త జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు లాంటిదన్నారు. ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు. ట్రాఫిక్ జాం, రోడ్డుప్రమాదాలను తగ్గించడంలో కూడా ఈ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. కెమెరాలు ఉండటంతో నేరస్తుల్లో భయం, ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలోని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీ నారాయణ, ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, తలకొండపల్లి ఎస్ఐ లు శ్రీకాంత్, శేఖర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సీసీ కెమెరాల కానిస్టేబుల్ బి జాషువా మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ విచారణ వెనక్కు తీసుకోవాలి!

**జోగిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** కాళేశ్వరం విషయంలో ప్రజల్లో కేసీఆర్ స్థాయిని దిగజార్చేందుకే రేవంత్‌రెడ్డి కుట్రపన్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం మీద విచారణను సిబిఐకి అప్పగిస్తున్నారని జోగిపేట మార్కెట్ కమిటి మాజీ ఛైర్మెన్ డి.బి.నాగభూషణం ఆరోపించారు. పార్టీ నాయకులతో కలిసి మంగళవారంనాడు జోగిపేటలోని జోగినాథ చౌరస్తాలో నిరసనగా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును దుష్ప్రచారం చేసి

# రాజీవ్ రహదారిపై బిఆర్ఎస్ పాదయాత్ర

**కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐకి అప్పగించటాన్ని నిరసిస్తూ**
**అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన.. నాయకుల అరెస్ట్**
**..కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండించిన**
**..బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్**

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించటాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బిఆర్ఎస్ నాయకులు పలువురు అలియాబాద్ చౌరస్తా నుంచి శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వరకు రాజీవ్‌రహదారిన అర్ధనగ్నంతో పాదయాత్ర ర్యాలీ నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆందోళన వ్యక్తం చేసి నిరసనలు తెలియజేశారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు శామీర్‌పేట ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులు అర్ధనగ్నంతో పాదయాత్ర ర్యాలీ నిర్వహించి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సిబిఐకి అప్పగించటాన్ని ఖండిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీపై, మాజీ సిఎం కెసిఆర్‌పై బురదజల్లటానికే కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించటానికి నిర్ణయించిందని ఆరోపించారు. రైతాంగంను దృష్టిలో ఉంచుకుని బంగారు తెలంగాణ దిశగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేపట్టి వ్యవసాయరంగానికి నీరు అందించం జరిగిందన్నారు. 14ఏళ్ల పాటు పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణను సాధించటం, మరో పదేళ్ల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతులకు యూరియా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు





నిర్మాణంపై సిబిఐకి విచారణ కోసం అప్పగించటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు ఎండి జహంగీర్ పేర్కొన్నారు. డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును సిబిఐ విచారణకు అప్పగించటాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ నాయకులు అంత ఆందోళన చేపట్టామన్నారు. రైతాంగం శ్రేయస్సు కోసం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయటానికి పంటలకు నీరు అందించటానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం బృహత్తర నిర్ణయం తీసుకుని కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేస్తే బిఆర్ఎస్‌పై, మాజీ సిఎం కెసిఆర్‌పై కక్షసాధింపు చర్యతో బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే యత్నం చేయటం దారుణమన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవటం దారుణమని, కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సిబిఐకి అప్పగించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఆ తరువాత బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు సిఐ శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ వైస్‌ఛైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరెక్టర్ వంగ భూమిరెడ్డి, పలువురు మాజీ సర్పంచులు భాస్కర్, గుర్క కుమార్‌యాదవ్, చిత్తారి, మాజీ కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్, బి.రాజ్‌కుమార్‌యాదవ్,బిఆర్ఎస్ నాయకులు పి.సతీష్‌రెడ్డి, దాసరిబాబు,వంగవెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, టి.జగదీశ్‌గౌడ్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, బుద్ధి అంజనేయులు, పవన్, ఆది రమేశ్, కె.భూమేశ్‌గౌడ్, బి.నర్సింహ్మారెడ్డి, రవికిరణ్‌రెడ్డి, వెంకటేశ్,ఎండి అన్వర్, భాస్కర్‌రెడ్డి, భద్రి, పలువురు నాయకులు, పాల్గొన్నారు.



# వర్గల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**వర్గల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సిద్దిపేటజిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను భూభారతి చట్టంలోని మార్గదర్శకాల ప్రకారం డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ రఘువీర్‌ను ఆదే శించారు. కుల, ఆదాయ, రెసిడెన్షియల్ ఇతరత్రా సర్టిఫికెట్‌లు వెరిఫై చేసి పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత కాల వ్యవధిలో తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. కాగా మండలం మొత్తం 367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 244 మార్కింగ్ చేశామని 38 మంది కట్టుకోవడానికి సుముఖంగా లేరని ఎంపిడివో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇందిరమ్మ ఇళ్లకు సంబం ధించి ఇసుక, మొరం పోలీస్, రెవెన్యూ అధికారులు మానిటర్‌చేసి ఇందిరమ్మ ఇళ్ళకే వెళ్లేలా చూడాలని తెలిపారు. పిఎంఎవైలో అప్లోడ్ చెయ్య డం పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని నెంటూర్ గ్రామంలో పర్యటించి డ్రై డే, శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంటి నిర్మాణంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా మెరుగ్గా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించి మెనూ పాటించకపోవడంతో ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూప్రకారం రుచికరమైన ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే పిల్లలకు పెట్టాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని సూచిం చారు. మీనాజిపేట గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 600 స్క్వేర్ ఫీట్‌లోపే నిర్మించుకోవాలని, ఎక్కువగా నిర్మించు కుంటే డబ్బులు రావని లబ్ధిదారులకు సూచించారు. ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఎదురైనా కలెక్టరేట్‌లోని గృహ నిర్మాణ శాఖఅధికారులనుసంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. వారంలో రెండు రోజులు కూరల్లో మునగాకు వంట చేసి విద్యార్థులకు పెట్టాలని, ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రిన్సిపల్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి హోమం...

**పాపన్నపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట నవయువ సేవా సంఘం గణేష్ మండలి వద్ద మంగళవారం పూజలు కొనసాగాయి. అర్చకులు డిగంబరశర్మ, శేషాద్రిశర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అర్చకుల వేద మంత్రో చ్ఛరణల మధ్య పూజ అంగరంగ వైభవంగా సాగింది. పలు ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. గణపతి హోమం దాతగా లింగంపేట నరేందర్‌గౌడ్, అన్నప్రసాదదాతగా గజవాడరాజేశ్వర్ గుప్తలు వ్యవహరించారు. నిర్వాహకులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**శివ్వంపేట, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) :** పంచాయతీ కార్మికులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నానిర్వహించి ఎంపీఓ తిరుపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కొన్ని నెలలు గా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు పంచాయతీ కార్మికులనువేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంచేస్తే సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పంచాయతీ కార్మికులు వసంత, బిక్షపతి, భాగయ్య, డి బిక్షపతి, మల్లేశం, సంజీవ, రాములు పాల్గొన్నారు

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

**దుబ్బాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులు దూరమవుతాయనిమున్సిపల్ కమిషనర్ కే.రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధి లోని చెల్లాపూర్ మూడవ వార్డులో డ్రైడే ఫ్రైడేలో భాగంగా చేపట్టిన పారి శుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటిని తొలగించి, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్‌ని సిబ్బందితో వేయించారు. కస్తూరిబా బాలికల పాఠ శాల, మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి పారిశుధ్య పనులను, దోమల నివారణకు చేపట్టిన ఫాగింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను తడి, పొడిగా వేరుచేసి, చెత్త సేకరణ చేసే వాహనాలకు అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని సూచించారు. ఆయన వెంటవార్డు అధికారులు, మెప్మా ఆర్పిలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పారిశుధ్య సిబ్బంది, ఉన్నారు.

## గణపతి మండపంలో కుంకుమ పూజ

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** పట్టణంలోని రెండవ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మంగళవారం మాజీ కౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్‌ల ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. ఈపూజాకార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో శాంత ప్రేమ్, సావుల స్వప్నసుధాకర్, తిరుమల, స్రవంతి, పద్మ, రాజేశ్వరి, రజితతో పాటు పోచవ్వ వాడ మహిళలు, భక్తులు ఉన్నారు.

## యూరియా మళ్ళింపును అరికట్టేందుకు చర్యలు



**కొడంగల్,సెప్టెంబర్ 2ప్రభాతవార్త**

పంటల సాగులో అవసరమయ్యే యూరియా మళ్ళింపును అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం తెలిపారు.ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి,కస్తూర్‌పల్లి,వంద్లకల్ జంక్షన్ చెక్‌పోస్టులను ఏడీఏ శంకర్ రాథోడ్, వ్యవసాయాధికారి జి.తులసీతో కలిసి సందర్శించారు.ఎట్టి పరిస్థితుల్లో యూరియా మళ్ళింపును అరికట్టేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అనంతరం రావులపల్లి గ్రామంలో సమావేశమై వ్యవసాయ శాఖ అమలుచేస్తున్న ప్రస్తుత పథకాల్లో అవగాహన కల్పించారు.అనంతరం రుద్రారం గ్రామంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు నానో యూరియా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.అనంతరం మండలంలోని అన్నారం,రావులపల్లి గ్రామాల్లో ఎరువుల దుకాణాలను పరిశీలించి పత్తి,కంది పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అక్కడే రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితులను తెలుసుకున్నారు.పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి,రైతులను సమయానుకూలంగా నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కొడంగల్ క్లస్టర్‌లో పంటల నమోదు ప్రక్రియను సమీక్షించి నవంబర్ 1 లోగా పంటల నమోదు పూర్తి చేయాలని ఏఈఓలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుమ,దేవేందర్,రాజారాథోడ్‌లతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గురుకుల్ విద్యాసంస్థను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** గురుకుల్ ట్రస్ట్‌కు పూర్వవైభవం తీసుకువచ్చే ఎదుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థలో మంగళవారం గురుకుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్వర్గీయ పండిత్ బన్సీలాల్‌వ్యాస్‌జీ 69వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం సాయంత్రం నుంచి యజ్ఞమందిరంలో అఖండ గాయత్రీ యజ్ఞం నిర్వహించగా మంగళవారం ఉదయం పూర్ణాహుతితో ముగిసింది. అనంతరం అధ్యాపకులు, నాయకులు, పూర్వవిద్యార్థులు సంతాపసభలో పాల్గొని బన్సీలాల్‌వ్యాస్‌జీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి బంసీలాల్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతూ గురుకుల్ అభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గురుకుల్‌కు ఖానామెట్, ఇజ్జత్‌నగర్‌లో 627 ఎకరాల భూమి ఉండేదని అక్కడ పండించిన పంటతో ఘట్‌కేసర్‌లో వ్యాస్‌జీ విద్యాసంస్థ నడిపేవారని తెలిపారు. ఘట్‌కేసర్‌లో 26 ఎకరాలలో వ్యాస్‌జీ విద్యాసంస్థను స్థాపించి ఎంతోమందికి విద్యను అందించి ఉన్నత్తులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. గురుకుల్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, పూర్వ విద్యార్థి చుక్కల రవిశంకర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విశ్రాంత అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఇంటినుంచి బయటకు వెళ్లిన ఓవ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన గాజపాక హరీష్ (32) ఈనెల 30న సాయంత్రం 4:30 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బయటకు వెళ్లి వస్తానని హరీష్ తన భార్యకు చెప్పి వెళ్లగా రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో అతని కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో హరీష్ భార్య సోమవారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం



తలకొండపల్లిసెప్టెంబర్2, ప్రభాతవార్త:తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రామకృష్ణాపురం గ్రామంలో మంగళ వారం నాడు హైమాస్ లైట్లు సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సహకారంతో రామకృష్ణాపురం గ్రామానికి రెండు ఐ మాస్ లైట్లు మంజూరుఅయ్యాయని మంగళవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ మహేష్ రాఘవేందర్ ు ఉన్నారు

## విఘ్నేశ్వరుని దయవల్ల అంతా సుభిక్షంగా ఉండాలి..



తలకొండపల్లి సెప్టెంబర్02,ప్రభాత వార్త: విఘ్నేశ్వరుని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తలకొండపల్లి మాజీ ఎంపీపీ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం వెల్జల్ గ్రామములోని వినాయక మండపంలో పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిదేవుడు విగ్నేశ్వరుడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.అంతరం విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వెల్జాల్.. బీసీ కాలనీ 1వ వార్డులో నెలకొల్పిన మహా గణనాథుని పూజా కార్యక్రమంలో ,అనంతరం మంగలి పరంధాములు దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు, అనంతరం 2వ వార్డులో నెలకొల్పిన మహా గణనాథుని నిమజ్జనంలోని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ దేవాలయాల్లోని మాజీ వార్డు సభ్యులు విజయ్ గుప్తా ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజీరై ప్రత్యేక పూజలు చేశారు.అంతరం వెంకటాపూరీ చేన్నంపల్లి, ఇస్రాయి పల్లి లోనిశ్రీ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అన్నదానం నిర్వహించారు.వినాయక మండపాలను ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పెద్దలతో కలిసి యువతతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాకులు వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన ..అన్నదాన కార్యక్రమాల్లో ఆయన అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామపెద్దలు, యువ నేతను శాలువాలతో సత్కరించారు. రంగారెడ్డి జిల్లా జడ్పి మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, వెల్జాల్ మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్ మూర్తి, అంబాజీ, ఆమనగల్ ఏఎంసీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచి అజీజ్, చెన్నంపల్లి మస్కా వెంకటయ్య, పబ్బతి వెంకటయ్య, చంద్రయ్య గౌడ్, ఆర్ జంగయ్య, రాఘవేందర్ గౌడ్, తిరుపతయ్య గౌడ్,గౌస్,మాజీ ఉపసర్పంచ్‌నరసింహ,ఆయిళ్ళఅజయ్‌గౌడు, గోవర్ధన్,భాస్కర్,జగన్, నాయకులు, మహిళలు, యువకులు ఆయా గ్రామాల వినాయకులు యువత పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో అన్నదానం



**కొత్తూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**
అన్నదానమే మహాదానం గణపతి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత నెలకొనాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతా దేవేందర్ ముదిరాజ్. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని భవాని నగర్ కాలనీ 6వ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదానమే మహాదానం అని ఆయన ఈ సందర్భంగా పేర్కొంటూ, గణపతి ఆశీస్సులతో సమాజంలో శాంతి, ఐక్యత నెలకొని ప్రతి ఇంటిలో ఆనంద సంపదలు వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే సురేందర్, బండని గూడ శ్రావణ్, చిలకామారి నరసింహ, పి శివ గౌడ్, మంగలి శ్రీను, ఇమ్రాన్, ఎం హర్ష, సాయి నిఖిల్, శివ సాయి, వి రఘు, హరి కృష్ణ, అక్లేష్ గౌడ్, స్థానిక యువత, భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున గణనాథుడి సేవలో పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేస్తాం : ఎమ్మెల్యే కసిరెడి



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:-**
ప్రత్యేకంగా మంజూరైన ఇంద్రమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ మాడ్గుల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మాడుగుల మండల కేంద్రంలో ప్రత్యేకంగా మంజూరైన 115 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని ఆయన అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులకు కొంత మందికి అధికారులు సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇండ్ల మంజూరులో ప్రత్యేకంగా కృషి చేసిన టిపిసిసి సభ్యులు సూదిని రామ్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి నాయకులు కొండల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాట్ల యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండలంలోని ఎట్లఎర్రవల్లి గ్రామంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు కంటి నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలు, 20 మందికి రేపు అపరేషన్ చేయడానికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరీ సురేందర్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్, వేణుగోపాల్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు



**కొత్తూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ వద్ద విశ్వశాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలతో గణనాథుని ఆరాధన చేస్తూ భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో ఐక్యత, శాంతి, సదభిప్రాయాలు నెలకొనాలని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. నవరాత్రులంతా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విశ్వశాంతి యూత్ అధ్యక్షుడు మోర కార్తీక్ రెడ్డి, యూత్ సభ్యులు బండి శ్రావణ్, రవీందర్ యాదవ్, గణేష్ యాదవ్, రాజు యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, లక్ష్మా రెడ్డి, సుధాకర్, ఎం రాజు, జె యాదయ్య, ఎం సురేందర్, భాస్కర్ యాదవ్, సాయి ప్రకాష్, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**
కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం చనిపోయిన మంగళి సత్తెమ్మ మృతి చెందారు కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావన్ రెడ్డి రూ.5000 వేల రూపాయలు, కేశంపేటకు చెందిన సూర్య దినపత్రిక జర్నలిస్టు రమణ గౌడ్ రూ. 5000 వేల రూపాయలను. మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచే వెంకటయ్య, రొయ్యల అంజయ్య, ఎడమ హరికిషన్ రెడ్డి, మంగలి రామస్వామి, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు.

**అంత్యక్రియలకు ...**
కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన కంఠం కృష్ణయ్య మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. మృతి చెందిన విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ బీజారం అంజయ్య కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆమె మృతుని కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేసిన అంజయ్య, రాజు లను ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ జడ్పిటిసి విశాలా శ్రవణ్ రెడ్డి లకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



తొమ్మిది రేకుల గ్రామంలో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు కరుణాకర్ రెడ్డి , తదితరులు



షైయస్ షాబాద్ లో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



ఆరుట్ల గ్రామంలో వైయస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెదిరే హనుమంత్ రెడ్డి,కొంగర విష్ణువర్ధన్ రెడ్డి , తదితరులు



వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

**కేశంపేట మండలంలో ...**
**కేశంపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిసా కరుణాకర్ రెడ్డి. అన్నారు. మంగళవారం కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, బండల రాజేందర్ రెడ్డి, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి ,పోగుల నర్సింలు, మహలింగం ,సుదర్శన చారి ,పబ్బతి మల్లయ్య నర్సింలు, బ్యాగరి మల్లయ్య, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాజ హలి, అంతారం రాములు ,కందన శివయ్య ,యాదయ్య,టాగుర్ నాయక్,రమేష్ నాయక్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో..**
**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ లోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, రవీందర్నాయక్. మహేందర్ గౌడ్, నర్సింహులు, నాయకులు రాహుల్ గుప్తా, గౌరీశ్వర్, సుబాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాజామియ, రామవేందర్, మాధవరెడ్డి, యాదయ్య, శేఖర్, సూర్యగౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**మంచాల మండలంలో..**
**మంచాల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి,కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి, కావలి శ్రీనివాస్ ,మార సురేష్, బుట్టి కృష్ణ ,కంబాలపల్లి బుగ్గరాములు, తలారీ కృష్ణ, ఎండి అశ్రఫ్, ఉడుతల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో....**
**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అడుగుజాడలలో ప్రతిఒక్కరు నడవాలని మండల కాంగ్రెస్ యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని పెద్దేముల్, తట్టెపల్లిలో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్ మాట్లాడుతూ ఒకే ఒక సంతకంతో రుణమాఫీ చేసిన డైనమిక్ సిఎం వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిలో చెరగని ముద్రవేసిన మహోన్నతుడు వైఎస్ఆర్ అని, ఆయన అడుగు జాడల్లోనే సిఎం రేవంత్‌రెడ్డి నడుస్తు రాష్ట్రాని సర్వతో ముఖాభివృద్ధితో పాలిస్తున్నారని అన్నారు. వైఎస్ఆంఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, కోహీర్ రవిశంకర్, విద్యాసాగర్, ఫబ్బీర్, బుద్దారం వెంకటయ్య, బుజ్జమ్మ, నారాయణ, సయ్యద్ మీనాజ్, కోళ్ళగోపాల్, పడగల్ల రాజు, ఎర్ర రవి, వెంకటేష్, ఫయాజ్, గాజుల ఇబ్రాహీం, నాగిరెడ్డి, జమాల్, ముక్తార్,తట్టెపల్లి శంకర్,నర్సిములు,కిష్టప్ప పాల్గొన్నారు.

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో**
**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం శామీర్‌పేటలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. దీనిలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వి.అశోక్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మూడుచింతల పల్లిలో మాజీ సిఎం వైఎస్ఆర్ చిత్రపటానికి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీనిలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు బి.జగన్నాథం, జె.నర్సింలు, టి.వేణుగోపాల్‌రావు, గుర్రం భస్వారెడ్డి, మల్లేశ్‌యాదవ్, కీసరి నర్సింలు, బి.రవి, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజాల్‌లోని వైఎస్ఆర్ విగ్రహంకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, ఎన్.హరిగోపాల్, టి.శంకర్‌గౌడ్, రాము, శ్రీనివాస్‌యాదవ్, మురళిగౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహంకు పూలమాల

# చెరువులు, కుంటలపై కన్నేసిన అక్రమార్కులు

**-బషీర్‌మియ్యా కుంటలో ఎకరం భూమి కబ్జా !**
**-మంకి ఫుడ్ కోసం ఏర్పాటు చేసిన వనంలో కబ్జా**
**-అలుగును చెరిపేసి కట్ట పక్క నుంచి కాలువ తీసిన వైనం**
**-ఫలితంగా ప్రవాహానికి కట్ట తెగిపోయే ప్రమాదం ?**
**-నిద్రావస్థలో ఇరిగేషన్ శాఖ అధికారులు !**
**-కబ్జా కోరల్లో నుంచి కుంటను కాపాడాలి**
**-మాజీ సర్పంచ్ పాండు నాయక్, తాండా వాసుల ఆందోళన**



అలుగును మూసివేసి కట్టా పక్క నుంచి కాలువ తీసిన దృశ్యం



కుంటకు గండి పడి నీరంతా వృథాగా పోతున్న దృశ్యం

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**
అక్రమార్కులు చెరువులను, కుంటలను, కాలువలను కబ్జా చేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. దర్జాగా కబ్జా చేసుకొనివాటిని అనుభవిస్తున్న సంబందిత అధికారులలో చలనం లేకుండా నిద్రావస్థలో ఉన్నారని పలువురు మండిపడుతున్నారు. సామాన్యుడు చిన్నపాటి పొరబాటుచేసిన జులుం చూపించే అధికారులు, దర్జాగా కాలువలను, కుంటలను కబ్జా చేస్తున్న అటువైపు కన్నెత్తి చూడటంలేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పెద్దేముల్‌మండలంలోని మారెపల్లితాండా శివారులో ఉన్న బషీర్‌మియ్య కుంట అలుగును మాయం చేసి ఒక ఎకరా వరకు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. అలుగునుచెరిపేసి తన ఇష్టానుసారంగా కట్ట దగ్గర నుంచి నీరు పోవడానికి మరమ్మత్తులు చేపట్టారు. దీంతో నీటి ప్రవాహానికి కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని తాండావాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అంతేగాకుండా సర్వేనెంబర్ 116లో మంకిపుడ్ కోసం ఒక ఎకరా భూమిని ప్రభుత్వం కేటాయించింది. అందులో కూడాఅక్రమార్కులు సుమారు 20 గుంటల భూమిని కబ్జా చేసుకొని యదేశ్చగా అనుభవిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న సంబందిత అధికారుల జాడ కనిపించడంలేదని తాండా వాసులు మండిపడుతున్నారు. అక్రమార్కులు ఎక్కడ పడితే అక్కడ కుంటను తవ్వడంతో కుంట కట్ట నడిమధ్యలో గండి పడింది. దీంతో కుంటలో నీరంతా వృథాగా పోతోంది. కుంటలో కబ్జా చేసుకున్న భూమిని, కుంట కట్టకు గండి పడిన దృశ్యాన్ని ఇరిగేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్‌కు తాండావాసులుచూయించారు. బషీర్‌మియ్యా కుంటను కబ్జా కోరల్లో నుంచి విడిపించాలని మారెపల్లితాండా మాజీ సర్పంచ్ పాండు నాయక్, గ్రామస్థులు వి.ప్రెంకుమార్, వి.శ్రీనివాస్, అంబదాస్, ఎన్.పాండు, జె.సంతోష్,రాములు, హెమ్లనాయక్ ధారాసింగ్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు. ఇరిగేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రవీన్ వివరణ: బషీర్‌మియ్య కుంట కబ్జాకు గురైందని వివరణ కోరగా, కబ్జాకు గురైన భూమిని పరిశీలించామని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తామని చెప్పారు. కట్టకు పడిని గండికి త్వరలోనే మరమ్మత్తులు చేపట్టి పూడ్చివేస్తామని అన్నారు.

# కవిత చర్యల వల్లే బిఆర్ఎస్ పతనమైపోయింది

**గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**మేడ్చల్, సెప్టెంబర్ 2. ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ బలహీనతకు, ప్రజల నమ్మకాన్ని కోల్పోవడానికి ప్రధాన కారణం ఎమ్మెల్సీ కవిత అని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కేసీఆర్ తన కుమార్తె కవితను పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఇంత అధ్వాన్న స్థితికి తీసుకొచ్చింది కవితేనని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని ఆమె పార్టీ ప్రతిష్టను దారుణంగా దెబ్బతీశారని, ప్రజల దృష్టిలో బీఆర్ఎస్‌కు చెరగని మచ్చ మిగిల్చారని ఆయన అన్నారు. ప్రజల నమ్మకం, కార్యకర్తల శ్రమతో కేసీఆర్ నిర్మించిన పార్టీని, కవిత స్వార్థ రాజకీయాలు, అవినీతి, కుంభకోణాలు ఒక్క రోజులో కూలగొట్టాయని ఆయన విమర్శించారు. కవిత చర్యల వల్లే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

**కేటీఆర్, కుటుంబ సభ్యులపై పై అసభ్య వ్యాఖ్యలు....**
కవిత తన సోదరుడు కేటీఆర్, కుటుంబ సభ్యులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఇది కేవలం వ్యక్తిగత అపకీర్తి కాదని, పార్టీ మొత్తం క్రమశిక్షణను భంగపరిచే చర్య అని ఆయన అన్నారు. ఒక నాయకురాలు పార్టీ లోపలనే ఇంతటి విభేదాలు సృష్టించడం, పైగా మీడియా ముందు పెద్దలపై విమర్శలు చేయడం అసాధారణమైన విషయమని, దీనివల్ల కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

**వందల కోట్ల అక్రమ సంపాదన...**
బీఆర్ఎస్ పేరుతో, అధికారం అండతో కవిత వందల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ప్రజాసేవ అనే బాధ్యతను ఆమె మర్చిపోయి, సొంత లాభాల కోసం రాజకీయాలను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. ధన సంపాదన కోసం పార్టీని వాడుకుని, అదే పార్టీకి నష్టం కలిగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

**కార్యకర్తల మనోభావాల పతనం...**
బీఆర్ఎస్ పార్టీని నడిపించింది కూలీలు, రైతులు, మధ్యతరగతి ప్రజలు, గ్రామీణ కార్యకర్తలని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వారు సంవత్సరాల తరబడి కష్టపడి పార్టీని బలోపేతం చేస్తే, కవిత చర్యలు వారి కష్టాన్ని తూట్లు పొడిచాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్యకర్తలు ప్రజల్లో తలెత్తుకోలేకపోతున్నారని, వారి మనోభావాలు దెబ్బతిన్నాయని, పార్టీపై విశ్వాసం పూర్తిగా కోల్పోయారని ఆయన పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ పునరుద్ధరణకు అవరోధం...**
ప్రజల్లో విశ్వాసం తిరిగి తెచ్చుకోవాలంటే కవిత లాంటి వ్యక్తులను పార్టీ నుంచి తరిమేయాల్సిందేనని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లేకపోతే పార్టీ మళ్లీ పుంజుకునే అవకాశమే లేదని ఆయన స్పష్టం చేశారు. కవిత పార్టీకి ఒక అడ్డు గోడగా, కార్యకర్తలకు భారంగా మారిందని, ఆమె చర్యల వల్లే టీఆర్ఎస్ ప్రతిష్ట కోల్పోయి, ప్రతిపక్ష పార్టీల చేతిలో నవ్వులపాలవుతోందని ఆయన విమర్శించారు. ఒక వ్యక్తి చేసిన తప్పు వల్ల మొత్తం పార్టీ అధికారం నుండి పతనానికి చేరుకుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాన్ని నిలబెట్టుకోలేకపోయిన కవిత, బీఆర్ఎస్ చరిత్రలో ఒక నల్ల మచ్చగా మిగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీని కాపాడుకోవాలంటే ఆమెను బయటకు పంపడమే ఏకైక మార్గమని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

## బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**నందిగామ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**
నందిగామ మండలం కన్హహ శాంతి వనంలో మంగళవారం జరిగిన యోనెక్స్ సన్ రైజ్ 79 వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 ప్రారంభోత్సవ వేడుకల్లో ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. హార్ట్ ఫుల్ నెస్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు ద్వార షాద్నగర్ నియోజకవర్గానికి వన్నెతెచ్చారని గర్వపడుతూ బ్యాడ్మింటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ సేవలను అభినందిస్తూ మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఉన్నారు.




బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ కు మొక్కను అందజేస్తున్న ఎమ్మెల్యే.

# మాకెన్నాళ్లీ దోమల బాధ

**-అధికారులు పట్టించుకోండి**
**-మొరపెట్టుకుంటున్న సల్వేంద్రిగూడ వాసులు**



సల్వేంద్రి గూడలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగునీటి ప్రదేశం.

**నందిగామ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**
వర్షాకాలం.. పైగా పారిశుధ్య లోపం వేరసి ఆ గ్రామస్తులు దోమలతో ఎగలేక రోగాల బారిన పడుతున్న పట్టించుకునే దిక్కే కరువైంది. నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సల్వేంద్రిగూడ లో మురుగునీటి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షపునీటికి తోడు డ్రైనేజీ మురుగునీరు అంతా మద్దూరు రామచంద్రి ఇంటి ముందు ముప్ప వెంచర్లో నిలిచి ఈగలకు దోమలకు నివాసయోగ్యమై దుర్గంధ భరితమైన దుర్వాసన వెదజల్లు తుందని, రాత్రిళ్ళు కంటికి నిద్ర లేకుండా దోమలకు ఎగలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొందరు నాయకులు సమీపంలో ఉన్న వెంచర్ యజమానితో కుమ్మక్కై డ్రైనేజీ మురుగునీరు, వర్షపు నీరు క్రిందికి వెళ్లకుండా అడ్డదొడ్డంగా డ్రైనేజీ నిర్మించారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సీనియర్ నాయకుని మృతి విషాదకరం

**-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**

**దోమ.సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బిఆర్ఎస్ నాయకుడు చుక్కన్న బుచ్చిరెడ్డి మృతి విషాద కరమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తన మామిడి తోటలో కాలు జారి కింద పడి అకస్మికంగా మృతి చెందిన విషయాన్నీ తెలుసుకున్న మహేష్‌రెడ్డి మంగళవారం ఉదయం దోమలోని తమ నివాసానికి వచ్చి భౌతిక కాయనికి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్‌లో ఉండి పార్టీకి అండగా ఉంటు సేవలు చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా మృతి చెందిన సంఘటన విషయంపై మృతుని కుమారులు శివ భాస్కర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు కుదురుమల్లరాజిరెడ్డి, బోయిని లక్ష్మ య్య,దొడ్ల రామచంద్రరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,ఆశిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మహేశ్‌రెడ్డి

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**ధారూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో మండల అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, యువకులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 24 గంటల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాత్రికి కార్యకర్తల ఇంట్లో బసవ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, జడ్పీటీసీ పార్టీ మండల ఇంచార్జి చొప్పరి వెంకటయ్య, ఎంపీటీసీ మండల ఇంచార్జి నరేందర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కావలి అంజయ్య, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గోపాల్, శివరాం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

# సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

## -కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్



హస్నాబాద్‌లో అంగన్‌వాడీ నూతన భవననిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

**కొడంగల్,సెప్టెంబర్ 2ప్రభాతవార్త**

అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూర్పు భీములు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.ఒకప్క రోడ్లు,అంగన్‌వాడీ నూతనభవనాల నిర్మాణాలతో పాటు మరోపక్క అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి ప్రాతినిత్యం వహిస్తుండడంతో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ప్రోత్సహంతో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుండడంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్, పోచారం చెరువులను పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు



వెంకటాపూర్ నాడెం చెరువులో వినాయకుడి నిమజ్జనం ఏర్పాటు కొరకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డి, ఏసీపీ చక్రపాణిలు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్, పోచారం గ్రామాల్లోని చెరువుల్లో గణేశుడి నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం డీసీపీ పద్మజారెడ్డి, ఏసీపీ చక్రపాణిలు సందర్శించి పరిశీలించారు. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల వెంకటాపూర్ నాడెం చెరువును, పోచారంలోని పెరుమాండ్ల కుంట చెరువును పోలీస్ ఉన్నతాధికారులు సందర్శించి పరిశీలించారు. గణేశుల నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్ల విషయమై పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన పోలీస్ బందోబస్తుపై స్థానిక పోలీస్ అధికారులతో డీసీపీ, ఏసీపీలు చర్చించినట్లు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల వెంబడి స్థానిక పోలీస్‌స్టేషన్ సీఐ రాజు వర్మ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



పర్సాపూర్‌లో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న నాయకులు

**కొడంగల్,సెప్టెంబర్ 2ప్రభాతవార్త**

మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూమిపూజతో పనులను ప్రారంభించారు.మంగళవారం గ్రామంలో గౌని సమీపంలో గల స్థలంలో నూతన అంగన్‌వాడీ భవనానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిలు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల స్వంత భవనాలతో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ జైపాల్‌రెడ్డి,ఏఈ,అంగన్‌వాడీ సూపర్‌వైజర్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు,గ్రామస్థులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా వెంకటేశ్ చారి

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 02,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా వెంకటేశ్‌చారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చాంద్‌పాషా బొంరాస్‌పేట్ మండలానికి బదిలీ కావడంతో పూడూర్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్‌చారి ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల పరిధిలో భూసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నరు.

# తుది ఓటరు జాబితా విడుదల



ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ , 2, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామ పంచాయితీలకు సంబధించిన తుది ఓటరు జాబితను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల ఓటర్ల జాబితాను ప్రతి గ్రామ పంచాయితీలో అందుబాటులో ఉంచినట్లు ఆయన పెర్కొన్నారు. ఓటర్లు, ప్రజలు తమ ఓట్లను చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మాంత్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, షబ్బీర్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు



సంకేపల్లి గూడ గ్రామంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య కుటుంబ సభ్యులు.

**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** వినాయకునికి షాబాద్ మండలంలో సోమవారం ఘనంగా పూజలు జరిపి, తమ మొక్కులు తీర్చుకున్నారు. మండల పరిధిలోని సంకేపల్లి గూడ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కుమ్మ రి చెన్నయ్య ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుమలాపూర్ గ్రామంలో సిద్ది వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్నం నిర్వ హించారు. స్వామి వారి లడ్డు పాటలో గ్రామానికి చెందిన తిమ్మయ్యోళ్ళ రాఘవేందర్ రెడ్డి రూ.50516 కైవసం చేసుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు,పాల్గొన్నారు.

# పరిగి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అరెస్టు

## -కుట్ర రాజకీయాలు సహించేది లేదు
## -మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి / పూడూర్ . సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నాకు సిద్ధమైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పరిగిలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని అరెస్టు చేసి, చనుగోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మధ్యాహ్నం తరువాత పోలీసులు మహేష్ రెడ్డిని వదిలిపెట్టారు. అరెస్టుకు నిరసనగా పరిగి, పూడూరు మండలాల బిఆర్ఎస్ కార్యకర్తలు చనుగోముల్ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకొని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చనుగోముల పోలీస్ స్టేషన్ కు చేరుకుని, మహేష్ రెడ్డి తో మాట్లాడారు..పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కుట్రపూరిత రాజకీయాలను సహించలేమని స్పష్టం చేశారు. రైతులకు యూరియా అందించడంలో శ్రద్ధ చూపని ప్రభుత్వం, విపక్ష నాయకుల అరెస్టులపై శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని, స్థానిక ఎన్నికలలో లబ్ధికొరకే కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపారని అన్నారు... బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శాంతి యుతంగా నిరసన చేయదల్చుకుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం అహంకార పూరితంగా అరెస్టులు చేస్తున్నారని, అరెస్టులతో నిరసనలను ఆపలేరని ప్రభుత్వంపై మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై రాజకీయం చేస్తుందన్నారు.. తప్పులతడకగా గోచ్ కమిటీ నివేదిక ఉందని,ప్రభుత్వం కుట్ర పూర్వకంగా సిబిఐకి కేసును అప్పగించడం సరికాదని తెలిపారు.. ప్రభుత్వం అక్రమ దాడులకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు వెనక్కి తగ్గేదేలేదని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామన్నారు. పలువురు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించిన అనంతరం మధ్యాహ్నం విడిచిపెట్టారు.. మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ , ప్రవీణ్ కుమార్ రెడ్డి, అలీ, పూడూర్ మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజారుద్దీన్, మాజీ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, పూడూర్ మండల పార్టీ నాయకుడు దేవనంగూడ వెంకటయ్య, రైస్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, లక్కం సత్యనారాయణ, హరీష్ రెడ్డి, తాజోద్దీన్, వినోద్ గౌడ్ ఉన్నారు

# కుంటను తలపిస్తున్న వైకుంఠధామం

## - వైకుంఠ దామంకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించండి
## -వేముల నర్వ గ్రామస్తులు





**కేశంపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన వైకుంఠధామంకు వెళ్లేందుకు దారి లేక గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని వైకుంఠధామానికి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టిని వైకుంఠధామానికి అడ్డంగా పోసి వైకుంఠధామంలో నిలిచిన నీరును బయటికి రాకుండా చేశారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వలాభాల కోసం చేశారని గ్రామంలో ఎవరైనా మరణిస్తే వైకుంఠధామానికి వెళ్లేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ విషయంపై తగు చర్యలు తీసుకుని స్మశాన వాటికకు వెళ్లేందుకు అడ్డంగా ఉన్న మట్టి కట్టలను తొలగించి స్మశాన వాటిక గతంలో ఎలా ఉందో అదేవిధంగా ఉండేలా చూడాలని మంగళవారం స్థానిక తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డిలకు వినతి పత్రాలను అందించిన వేములనర్వ గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మల్లేష్, చిర్ర శ్రీను, దాసు నాయక్, రాఘవేందర్, శ్రీకాంత్, శ్రీశైలం, చిర్ర ఎల్లయ్య, కుమార్, ఉప్పరి శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ సుధీర్





అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**నవాబుపేట 2,ప్రభాతవార్త :** ప్రజలు ఎస్ బి ఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అర్కతలలో ఎస్ బి ఐ ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అనుకూలంగా ఎస్‌బిఐ సేవలను అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా కేవలం 436 ప్రిమియం చెల్లించి రెండు లక్షల రూపాయల భీమా పొందవచ్చని అన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి సురక్ష బీమా ప్రిమియం 20 రూపాలయలతో రెండు లక్షల రూపాయల బీమా పొందవచ్చని అన్నారు. అటల్ ఫించన్ యోజన పథకం వృధాప్యంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం తాన్యశర్మ, డిజిఎం కుమార్‌రోహిత్, జర్నల్ మేనేజర్ సతీశ్‌కుమార్, రిజియన్ ఏజిఎంలు నితీశ్‌కుమార్, రమ్య, ఎల్‌డిఎం యాదగిరి, ఎంపిడివో అనురాధ, ఎజిఎం, ఎస్ఎల్‌బిసి శ్రీహరి, స్థానిక బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల,సెప్టెంబర్02, ప్రభాతవార్త:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేకంగా మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేశారు.మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి మాట్లాడారు.సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్ష ల ఆర్థిక సాయం పొందాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టి సభ్యులు సూదిని రాంరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,కొప్పుల జగన్‌గౌడ్, మిద్దె రాములు,యాదయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డుల అక్రమాలపై విచారణ జాప్యం

## కొత్త విచారణాధికారి కోసం ఎదురుచూపు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

తాండూరు గ్రామీణ మండలంలో రేషన్‌కార్డుల జారీలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ ముందుకు సాగడం లేదు. పది రోజుల క్రితం ప్రజావాణిలో తాండూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించారు. వెంటనే విచారణ జరిపించాలని తహశీల్దార్ తారాసింగ్‌ను ఆదేశించారు. అయితే, ఫిర్యాదు జరిగి పది రోజులవుతున్నా ఇంకా విచారణ చేపట్టలేదని సమాచారం. తన కింది స్థాయి ఉద్యోగులు విచారణకు సహకరిస్తారా, లేదా అనే సందేహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రేషన్‌కార్డుల జారీ సమయంలో పెద్ద ఎత్తున చేతులు మారినట్లు కిందిస్థాయి సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చాయి. రేషన్‌కార్డుల కోసం డబ్బులు ఇచ్చినట్లు పలువురు బాధితులు విచారణాధికారి ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిసింది. స్థానిక తహశీల్దార్ కాకుండా కొత్తవారిని విచారణాధికారిగా నియమిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని ఫిర్యాదుదారుడు అంటున్నారు. ఇలా ఉండగా జిల్లాలో పలు మండలాల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది అధికారులు అక్రమార్కుల అండగా ఉంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎవరైనా పత్రికల్లో రాస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని కూడా పలువురు అధికారులపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ఏదేమైనా రేషన్‌కార్డుల అక్రమాలపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూడనున్నాయి.

# స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలి



స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని నినాదాలు చేస్తున్న దృశ్యం

**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేసి భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర భారతీయ కిసాన్ కార్యవర్గ సభ్యులు గడిగె గజేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో బలరామ జయంతి సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ ప్రధానమైన భారతదేశం 70 శాతం ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాలు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని తద్వారా రైతులు ఆర్థిక పరిపుష్టి చెందుతారన్నారు. అధిక సుంకాల పేరుతో దేశాన్ని బలహీనపరిచే కుట్ర జరుగుతున్నట్లు ఆరోపించారు. భారతదేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులు ఎనలేని కృషి చేసినట్లు పేర్కొన్నారు. 1960 దశకంలో ఏర్పడిన ఆహార కొరత పరిస్థితులు ఇప్పుడు దేశంలో లేవన్నారు. ఇది రైతులు సాధించిన విజయమన్నారు. ఆహార ఉత్పత్తికి అనుకూలమైన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పరిశ్రమలు ఏర్పాటుకు కేటాయించకుండా ప్రభుత్వం చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు .రంగారెడ్డి జిల్లా సహకార దర్శి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఏకతాటిపైకి రావాల్సి ఉందన్నారు .ఐకమత్యమే సమస్యల పరిష్కారానికి బలమని అన్నారు. రైతాంగం మార్కెటింగ్ ,రెవెన్యూ ,విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పాలకులు వాటిని పరిష్కరించడంలో సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు చంద్రయ్య గౌడ్, రామస్వామి గౌడ్, నరసింహారెడ్డి, అంతిరెడ్డిగూడ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేట మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న నాయకులు





పోలీసుల అదుపులో బిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ నాయకులకు అదుపులోకి తీసుకున్న పోలీసులు



షాబాద్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

# కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు సిగ్గుచేటు

**నవాబుపేట మండలంలో...**

**నవాబుపేట 2,ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని అందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిసరన తెలిపారు. పోలీసులు ధర్నాను భగ్నం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఆదలేక పాత గజ్జలు అన్న చందంగా ఉందని అన్నారు. ఉరిమి ఉరిమి మంగళం మీదపడినట్లు పని చేతకాక బిఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడితున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు నేటి అధికార పార్టీ నాయకులు కూడా ఉన్నారని నాడు అభ్యంతరం చెప్పవచ్చుని కేవలం బిఆర్ఎస్‌ను అధినేత కేసిఆర్‌ను టార్గెట్ చేసి ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, మల్లారెడ్డి, జగన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, దాసు, శాంతకుమార్, ఎల్‌టి గౌస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పోలీసులు బిఆర్ఎస్ నాయకులకు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పెద్దేముల్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం తాండూరు పట్టణంలో బిఆర్ఎస్‌పార్టీ అధ్వర్యంలో ధర్నాకు పిలుపునివ్వడంతో పెద్దేముల్ పోలీసులు ముందస్తుగా మండల బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సిహెచ్ రంగయ్య, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై,ప్రసాద్, ప్రధానకార్యదర్శి మామిళ్ళ వెంకటయ్య, నాయకులు,సి.రాములు, మాధవరెడ్డి బంగ్లారఘు, నర్సిములు, గేల్, శివ, ఎల్లప్ప, మహేందర్, మల్లేశంలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లోఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం గాలికొదిలేసి కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల మాజీ సిఎం కేసిఆర్‌పై కాంగ్రెస్ కుట్రపన్నుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు లేనిపోని మాట్లాడటం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**ధారూరు మండలంలో...**

**ధారూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం ధారూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా తాండూర్ హైదరాబాద్ ప్రధాన రహదారి పై బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై బురదజల్లే ఆరోపణలు చేస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ను ఏమీ చేయాలేరన్నారు. తప్పుడు కేసు పెట్టి కేసీఆర్ ఎ బద్నాం చేసే రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాజు గుప్తా, వెంకట్రామిరెడ్డి, రాములు, చిన్నయ్య గౌడ్, రహేమతుల్ల ఖాన్, రాజు, బాలు నాయక్, శశాంక్, మహేష్, రమేష్, మహేష్, యాత్ర గౌడ్, హరీష్ రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో...**

**షాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రైతులకు యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాబాద్ లోని షాద్‌నగర్‌కంది జాతీయ రహదారిపై దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కు పాలన చేతకాకపోతే తప్పుకోవాలన్నాడు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నర్సింగ్గారావు, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ నేకు, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోడప్షన్ మెంబర్ దాంధ్రుష, మాజీ ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్ యాదవ్, గోపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రశేఖర్, నర్సింహారెడ్డి, మల్లేష్ నాయవులు రాంచంద్రారెడ్డి, సుదర్శన్, రాంచందర్, ఆంజయ్య, గోపాల్, యూసుఫ్, మధవన్, ఇమ్రాన్, రాజుగౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ చౌరస్తాలో**

**మొయినాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలను మరిపించేందుకు కుట్ర చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ దేశంలోనే ఉన్నతమైన ప్రాజెక్టును నిర్మించి తెర్లయిన తెలంగాణలో ప్రతి ఎకరాకు నిరు ఇచ్చన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతు కాళేశ్వరం ప్రాజెక్టును ఓ భూతంలా చూపిస్తు కేసీఆర్ పై కుట్రలు చేస్తుందని, న్యాయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోంటమని మొయినాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో భారి ఎత్తున నిరసనచేపట్టారు, ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి హజరయ్యారు, మండల స్దాయిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ పార్టీకి వెతిరేకంగా నిరసనలు చేప్పట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా నీళ్ళు, మాకు దక్కాలంటు, దేశంలో ఎవరు రైతుల కోసం చేయని గొప్ప త్యాగం చేసి, కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి, లక్షల ఎకరాలకు కేసిఆర్ నీరు అందేలా చేశాడని, కేసిఆర్‌కు ప్రజల్లో ఉన్న పేరును చూసి ఓర్వలేకనే కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నారని, కాళేశ్వరం ప్రజెక్టు కేసును సిబిఐకి ఎలా అప్పగిస్తారని అక్కడ ప్రజలకు మేలు జరిగినా కూడ కావాలనే కాంగ్రెస్ కుట్రపూరితంగా సమస్యలు సృష్టిస్తుందని ఆరోపించారు, ఈ కార్యాక్రమంలో మాజి మండల వైస్ ప్రసిడెంట్, చిల్కూర్ గునుగుర్తి జేవంత్, సర్ధానగర్ మార్కెట్ మాజి వైస్ చైర్మెన్ దప్పురాజు, మాజి ఎంపిటిసి మెర్ర శ్రీనివాస్, ఎండా రహుఫ్, శబాద్ దర్శన్, మండల మాజి సర్పంచ్‌లు, మేడిపల్లి నవీన్, ఎంపీటీసిలు, గణేష్ రెడ్డి, వార్డు మెంబర్‌లు, మండల యూత్ ప్రసిడెంట్ పూసల పరమేష్, కర్రోళ్ల భాస్కర్, సురేందర్ గౌడ్, జైవర్ధన్, పెద్దమంగళారం సంజీవ, హిమాయత్‌నగర్ రవియాదవ్, శాబాద్ ప్రవీణ్, మోత్కుపల్లి సునీల్, ఎల్కగూడ రమేష్, గునుగుర్తి దర్శన్, అరవింద్, కార్యాకర్తలు తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



మొయినాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

**శంకర్ పల్లి మండలంలో...**

**శంకర్ పల్లి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:** తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం శంకర్ పల్లిలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్‌ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మాజీ సర్పంచులు శ్రీధర్, దోసాడ నరసింహారెడ్డి, శ్రీకాంత్, మాజీ ఎంపిటిసిలు, సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాయకులు పార్సి బాలకృష్ణ, యువ నాయకులు పాండురంగారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రాజు, ఎజాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.